## వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 16:**




తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారుల కోసం కీలక నిర్ణయం తీసుకోబోతోంది. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేసిన కారణంగా ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. ఇక సెప్టెంబర్ నెల నుంచి మళ్లీ రేషన్ సరఫరా ప్రారంభం కానుంది. ఈ సారి రేషన్ తీసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకమైన బహుమతిని ఇవ్వనుంది. రేషన్ బియ్యాన్ని ఉచితంగా ప్రత్యేక రేషన్ బ్యాగుల్లో అందించనుంది. ఈ బ్యాగుల్లో సన్న బియ్యం తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ముద్రించబడ్డాయి. ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ బ్యాగును బయట కొనాలంటే దాదాపు రూ.50 ఖర్చవుతుందని తెలుస్తోంది. అయితే రేషన్ కార్డుదారులందరికీ ఇది ఉచితంగానే ఇవ్వనున్నారు. ఈ బ్యాగులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండనున్నాయి. అంతేకాక, "ఇందిరమ్మ అభయ హస్తం" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల వివరాలు కూడా ముద్రించబడ్డాయి. అధికారుల వ్యాఖ్యానం:г "సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభమవుతుంది. ఈ సారి సన్న బియ్యం ప్రత్యేక బ్యాగుల్లో అందించబడుతుంది. బయట కొనాలంటే రూ.50 వరకు అయ్యే ఈ బ్యాగులు రేషన్ కార్డుదారులకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయి. అందులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయి" అని పౌర సరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.

## భార్య ఫిర్యాదుతో భర్తను చితకబాదిన ఎస్సై .. ఉద్రిక్తత



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య.ఆగష్టు 16:**
వేమనపల్లి మండలం సుంపుటం గ్రామంలో భార్యాభర్తల మధ్య గొడవ పెద్ద ఎత్తున వివాదాస్పదమైంది. స్థానికురాలు తన భర్త కిష్టయ్యపై గృహహింస ఆరోపణలు చేస్తూ నీల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సాధారణంగా ఇలాంటి కేసుల్లో పోలీసు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. అయితే, ఈ కేసులో ఎస్సై కౌన్సెలింగ్ పేరుతోనే కిష్టయ్యను అమానుషంగా చితకబాదినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మహిళల సమస్య పరిష్కరించడంలో పోలీసుల ప్రవర్తన మరింత ఉద్రిక్తతకు దారితీస్తోంది. విచారణ చేయాల్సిన స్థితిలో ఎస్సై స్వయంగా తీర్పు చెప్పినట్టుగా వ్యవహరించడం తగదు" అని గ్రామంలోని పెద్దలు వ్యాఖ్యానించారు. పాక్స్ చైర్మన్ కూడా ఈ ఘటనలో జోక్యం చేసుకున్నా, పోలీసులు పట్టించుకోలేదని గ్రామస్థులు వాపోయారు. "పోలీసులు ఒక పక్షాన నిలిచి కొట్టడం చాలా తప్పు. న్యాయం కోరే మహిళల పక్కన ఉండడం ఒకటి, కానీ భర్తను ఇలాగే కొట్టేయడం మరోటి. ఇది చట్టబద్ధం కాదు" అని ఆయన అన్నారు. ఇక బాధిత కుటుంబం కూడా పోలీసు అధికారి ప్రవర్తనపై కోటపల్లి సీఐకి, జైపూర్ ఏసీపీకి ఫిర్యాదులు అందజేసింది. ఇప్పటికీ చర్యలు చేపట్టకపోవడంతో వివాదం ముదురుతోంది. ఆరే కుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ "ఎస్సైపై వెంటనే శిక్షా చర్యలు తీసుకోవాలి. లేదంటే, మా సంఘం ఆధ్వర్యంలో సీపీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం. పేద కుటుంబాలను ఇలా వేధించడం మేమెప్పటికీ సహించం" అని హెచ్చరించారు.

## మంచిర్యాల మున్సిపాలిటీకి శభాష్ - వర్షంలోనూ చెత్త సేకరణ సేవలు నిలకడగా

**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య.ఆగష్టు 16 (శనివారం):**
శనివారం తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పట్టణ ప్రజలు ఇంటి గడప దాటే స్థితిలో లేకపోయారు. రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో సాధారణ కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి. అయితే, ఇంతటి కష్టమైన వాతావరణంలోనూ "శుభ్రతే సేవ" అనే ధ్యేయంతో మున్సిపాలిటీ చెత్త బండులు సమయానికి ప్రతి ఇంటి వద్దకు చేరుకున్నాయి. వర్షపు జల్లు పట్టించుకోకుండా తడుస్తూ గడప గడప తట్టి, చెత్త సేకరించిన మున్సిపల్ కార్మికుల కర్తవ్యనిబద్ధతను చూసి ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. "మన ఆరోగ్య భద్రత కోసం ఎవరో తడుస్తూ శ్రమిస్తున్నారంటే ఇది నిజమైన సేవాభావం" అని స్థానికులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పనితీరును అభినందించిన పట్టణ ప్రజలు, "ప్రతి ఒక్కరూ తమ తమ కర్తవ్యాన్ని ఇలాగే కచ్చితంగా నిర్వర్తిస్తే, రాబోయే రోజుల్లో వికసిత భారత్‌ని చూడటం అసాధ్యం కాదు" అని అభిప్రాయపడ్డారు.





## సింగరేణి క్వార్టర్ల దయనీయ పరిస్థితి - కార్మికుల ఆవేదన

**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 16:బెల్లంపల్లి:**
వేల కోట్లు టర్నోవర్ సాధిస్తున్న సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమానికి వందల కోట్లు ఖర్చు చేస్తున్నామని అధికారులు చెబుతున్నా వాస్తవానికి మాత్రం కార్మికులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. బెల్లంపల్లిలోని సింగరేణి క్వార్టర్ల పరిస్థితి దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పలు క్వార్టర్లు ఉరుస్తూ నీటిమయమవుతున్నాయి. ఎండలోనూ వానలోనూ కష్టపడి పనిచేసి ఇంటికి వచ్చే కార్మికులకు ఇళ్లలోనే సమస్యలు ఎదురవుతున్నాయి. శ్లాబ్ పగుళ్లు, గోడలు జారిపోవడం, వర్షపు నీరు ఇళ్లలోకి రావడం వల్ల కుటుంబ సభ్యులు భయాందోళనలతో జీవనం కొనసాగిస్తున్నారు. సింగరేణి కార్మికుడు సిరా బాలకృష్ణ మాట్లాడుతూ, "ఇల్లంతా నీళ్లు జారుతున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితుల్లో కుటుంబాలతో ఉంటున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివసిస్తున్న ఏ-3 క్వార్టర్ శ్లాబ్ కూలిపోవడం పెద్ద ప్రమాదాన్ని తృటిలో తప్పించింది. ఆయన, కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. "పదేండ్లుగా అద్దెమరమ్మతులు చేయాలని కోరుతున్నా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. జీఎంను స్వయంగా కలిసినా వినిపించుకోవడం లేదు" అని చిన్నయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, ప్రజా ప్రతినిధులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వహించడం పట్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కూలిపోతున్న క్వార్టర్లలో నివాసం ఉండి ప్రాణాలకు ముప్పు ఎదుర్కొంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణం చర్యలు తీసుకుని, పాడైన క్వార్టర్లకు మరమ్మతులు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.




## పత్తి పంట నష్టానికి నష్టపరిహారం ఇవ్వాలని రైతుల విజ్ఞప్తి

**నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 16:కొమురం భీం జిల్లా.,**
రెబ్బెన మండలం, జక్కులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బిమిని ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. సుమారు 100 ఎకరాల పత్తి పంట నీటమునిగిపోవడంతో పూర్తిగా నష్టపోయిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు వ్యవసాయం ఒక్కటే జీవనాధారం కాగా, అకస్మాత్తుగా వచ్చిన ఈ ప్రకృతి విపత్తుతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ఇప్పటివరకు ఏ శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ "మేము రుణాలు తీసుకుని పత్తి పంట వేసుకున్నాం. కానీ నీటమునిగిపోవడంతో ఎటువంటి ఆదాయం రాకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో కుటుంబాలను పోషించుకోవడం కష్టమైపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు నష్టపరిహారం చెల్లించాలి. లేకపోతే మా జీవనోపాధి సవాల్‌గా మారుతుంది" అని విన్నవిస్తున్నారు. బాధిత రైతుల విజ్ఞప్తిని గమనించి వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, ప్రాజెక్టు అధికారులు తక్షణమే గ్రామాన్ని సందర్శించి అంచనా వేసి నష్టపరిహారం ప్రకటించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ముందుకొస్తే రైతులకు మళ్లీ పంట సాగు చేసే ధైర్యం వస్తుందని తెలిపారు.



## కోటపల్లి మండలంలో వాగులు, ఒర్రెలు ఉద్ధృతం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : పోలీసులు





**మంచిర్యాల జిల్లా. నేటిప్రభాతసూర్య.ఆగష్టు. 16:**
కోటపల్లి మండలంలో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా నక్కలపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో వాగులు, ఒర్రెలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలు తీవ్రంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి.
ప్రత్యేకంగా బ్రాహ్మణపల్లి గ్రామం సమీపంలోని ఒర్రె, అడవిలోని లోత్తొర్రెతో పాటు మల్లంపేట గ్రామం సమీపంలోని మరో ఒర్రెభారీగా పొం గిపొర్లు తున్నాయి. వాగుల ప్రవాహం అధికంగా ఉం డటంతో వాహనాలు, పాదచారులు వెళ్లడం ప్రమాదక రంగా మారిందని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కోటపల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ "ప్రస్తుత పరిస్థితుల్లో నక్కలపల్లి వైపు వెళ్లే మార్గంలో ఎవరు ప్రయాణాలు చేయకుండా ఉండాలి. వాగులు, ఒర్రెలు శాంతించే వరకు ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరుతున్నాం. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి" అని తెలిపారు. ఇకపై వర్షపాతం కొనసాగితే పరిస్థితి మరింత తీవ్రం కావొచ్చని అధికారులు సూచిస్తున్నారు.

## మందమర్రి రెండవ జోన్‌లోని 10వ వార్డు చరిత్ర



### - నిరంతర వర్షం ఆందోళన

**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాతాసూర్య.ఆగష్టు. 16:**
మందమర్రి పట్టణంలోని రెండవ జోన్‌లో గల 10వ వార్డు ప్రత్యేకమైన చరిత్రను కలిగి ఉంది. స్థానికంగా ముద్దుగా "ప్యాకి వాళ్ళ వాడ"గా పిలవబడే ఈ ప్రాంతం, మందమర్రిలో సింగరేణి ఏర్పాటు చేసిన తర్వాత 1958లో తడకల కోటర్స్‌గా ఏర్పడిన తొలి వాడ. ఆ కాలంలో సింగరేణి కంపెనీ వారు నివాసానికి రేకులు, గాడార్లు కేటాయించగా, కార్మికులు తడకల ఇళ్లు కట్టుకొని నివసించడం మొదలుపెట్టారు. ఈ కారణంగా ఇది మందమర్రిలోని మొట్టమొదటి తడకల కోటర్స్‌గా చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందింది. అయితే ఈ ప్రాంత చరిత్ర గురించి తెలియని పలువురు ఇప్పటికీ "ప్యాకి వాళ్ళ వాడ" అని పిలవడం స్థానికులకు బాధను కలిగిస్తోంది. ఈ పేరు వాడుకలో ఉండటం తమ ప్రాంతానికి అవమానంగా భావిస్తున్నామని స్థానికులు చెబుతున్నారు.
ఇక గత ఆగస్టు 15వ తేదీ రాత్రి 7:30 గంటల నుండి 16వ తేదీ శనివారం ఉదయం 10:22 గంటల వరకు నిరంతరంగా కురిసిన భారీ వర్షం వలన ఈ వాడలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వల్ల నీటిముగ్గులు ఏర్పడి, ఓపెన్ నాలల్లో వరదనీరు



ఉప్పొంగిపోతూ ప్రమాదకరంగా మారింది. పిల్లలను వర్షంలో తడవనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## తండే మా తరతరాల సాంప్రదాయం

### తీజ్ వేడుకల్లో బంజారా యువతి,యువకులు



**చింతపల్లి- నేటి ప్రసూర్య (ఆగష్టు 16)**
తీజ్ అంటే మొలకలు అనే అర్థం వస్తుంది. ఈ పండుగను కేవలం పెండ్లికాని గిరిజన యువతులు మాత్రమే జరుపుకొంటారు. తరతరాలుగా వస్తున్న ఆచార, సంప్రదాయాల ప్రకారం గిరిజనతండాల్లో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఆషాఢం, శ్రావణ మాసాల్లో వ్యవసాయ పనుల్లో తీరిక దొరకగానే, తండాల్లోని పెండ్లికాని యువతులందరూ తీజ్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఈ క్రమంలో చింతపల్లి మండలం జరుపుల తండాలో తీజ్ పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం జరిగాయి.
ఈ సందర్భంగా జరుపుల నరేష్ నాయక్ మాట్లాడుతూ పది రోజులు ముందుగానే తండాల్లోని యువతులందరూ కలిసి తండా పెద్ద (నాయకుడు) వద్దకు వెళ్లి, ఆయన సూచనల మేరకు పండుగ జరుపుకొనే రోజును నిర్ణయిస్తారు. దీంతో తండాల్లోని పెండ్లికాని యువతులు వారి సోదరుల సహకారంతో అడవికి వెళ్లి పుట్టమన్నును సేకరిస్తారు. ఆ మట్టిని ఇంటికి తీసుకువచ్చి వెదురు, దూసుర తీగలతో బుట్టలను అల్లి, అందులో పుట్టమన్నును పోసి గోధుమ గింజలను వేస్తారు. ఈ విధంగా తండాలోని ప్రతి యువతీ.. తాను తయారు చేసిన బుట్టలను తండా పెద్ద ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన మంచెపై పెడుతారు. గోధుమ గింజలు ఉన్న వెదురు బుట్టలకు తొమ్మిది రోజులపాటు, యువతులు నీళ్లు పోసి గోధుమ మొలకలను పెంచుతారు. చివరి రోజున తండావాసుల సమక్షంలో సమీపంలోని వాగుల్లో, ఒర్రెల్లో నిమజ్జనం చేస్తారు. నరేష్ నాయక్ తండా పెద్దలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(ఆగష్టు 16)**
హైదరాబాదు నాగార్జునసాగర్ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని బొత్య తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల కొక్కిరాల గౌరారం తండాకు చెందిన రామావత్ శంకర్ వయసు 23 సంవత్సరాలు ( విద్యార్థి)స్పెండర్ ప్లస్ బైక్ నెంబర్ ఏపీ 24 ఏ జెడ్ 24 78 వాహనంలో పెట్రోల్ నింపుకునేందుకు తీదేడు ఎక్స్ రోడ్ సమీపంలో గల ఇండియన్ పెట్రోల్ బంక్ వైపు వెళ్తుండగా, మల్లేపల్లి నుండి హైదరాబాద్ వెళుతున్న మారుతి ఎర్టిగా కార్ నెంబర్ టీజీ 07 యు 85 36 నెంబర్ గల కారు డ్రైవ్ చేస్తున్న వాడపల్లి సతీష్ అను వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా, వాహనాన్ని నడిపి ముందు వెళ్తున్న బైక్ ను ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో రామావత్ శంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బంధువులు హైదరాబాదులోని శ్రీకర హాస్పటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ అదే రాత్రి శంకర్ మరణించారు. శనివారం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురికి తరలించారు. మృతుని తండ్రి రామవుతార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం రామ్మూర్తి పేర్కొన్నారు.

## కొమ్మోని బాయ్ రోడ్డును సిపిఎం నాయకుల పర్యటన

-వానొస్తే బురదగా మారిన రోడ్డు

-నంది వనపర్తి కి 3 కి. రోడ్డు మార్గం

-బీటీ రోడ్డు వేయాలని పెరుమండ్ల అంజయ్య డిమాండ్



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 16) :**
మండల పరిధిలో నంది వనపర్తి , అనుబంధమైన గ్రామమైన కొమ్మోని బాయ్ (, బర్ల శివయ్య నగర్ ) వర్షం కురిస్తే బురద మాయంగా మారిన రోడ్డును, బీటి రోడ్డు వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం నంది వనపర్తి సిపిఎం నాయకులు ఎం జంగయ్య, గ్రామస్తులతో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నంది వనపర్తికి 3 కిలోమీటర్ దూరంలో కొమ్మోని భాయి ఉన్నది. తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన యోధులు బర్ల శివయ్య పుట్టిన గ్రామం, అటువంటి గ్రామానికి ఏ ప్రభుత్వం వచ్చినా, ఎంతోమంది సర్పంచులు అయిన ఇప్పటివరకు బీటీ రోడ్డు వెయ్యకపోవడం ఆయన తప్పు పట్టారు. ఎన్నికలు రాగానే రోడ్డు వేస్తామని వాగ్దానం చేయడం తప్ప, ఆ రోడ్డు సమస్యను పరిష్కరించే మార్గం చూపలేకపోయారని ఆ నేతలను తప్పు పట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు, ప్రజా సమస్యల దృష్టిలో ఉంచుకొని పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. లేనియెడల ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వం కార్యాలయం ముందు ధర్నా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సత్యం, సత్యనారాయణ, కృష్ణయ్య, జంగయ్య, పెద్దలు, శాంతి, హైమావతి, సుశీల, కల్పన, పార్వతమ్మ, రాములమ్మ, సుగుణమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 16)**
చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక మాతృశ్రీ పాఠశాలలో శనివారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలు ధరించి కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో చిన్నారులు చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రెండు ఉట్లు కొట్టే స్తంభాలను మామిడి తోరణాలతో రంగురంగుల కాగితాలు, పూల తో అలంకరించి నేలపై చిన్న బురదను ఏర్పాటు చేసి ప్రిన్సిపాల్ అంజన్ గౌడ్ కిందికి పైకి ఉట్టి లాగుతూ చిన్నారులతో ఉట్టిగట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపి క లు చిన్ని కృష్ణులతో వేసిన డాన్స్ స్టెప్పులు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. చిన్నారుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల సిబ్బంది, విద్యార్థి ని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చొప్పరిపల్లిలో వర్ష బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 16**
:బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం గ్రామపంచాయతీ చొప్పరిపల్లి గ్రామంలో వరద కారణంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల గ్రామంలోని అనేక ఇళ్లు నీట మునిగిపోయి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్తె భూమయ్య నేతృత్వంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను స్వయంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షం కారణంగా ఆస్తి నష్టం, ఇళ్లలో నీటి నిల్వ, త్రాగునీరు మరియు విద్యుత్ సమస్యలపై ప్రజలు నేతలకు విన్నవించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ %-% బాధితులను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించబోమని, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులకు తక్షణం అవసరమైన సహాయం అందించేందుకు అధికారులతో కూడా చర్చిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భామండ్ల రాకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కొత్తూరు, ప్రభాత సూర్య (ఆగస్టు 16)**
శ్రీయోగేశ్వర విజయతేత రామ్, శ్రీ కృష్ణని సేవ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి, స్వాధ్యాయ పరివార్ కొత్తూరు. ప్రతి శనివారం శివమారుతి ఆలయంలో స్వాధ్యాయ పరివార్ పరంపూజ్య దాదాజీ, దిదిజి వారి సహకారంతో ఆధ్యాత్మిక భోదన. శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కొత్తూర్ స్వాధ్యాయ పరివార్ నేతృత్వంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తూరు పట్టణంలో స్వాధ్యాయ పరివార్ సభ్యులు వేకువజమున భగవంతుని నామ స్మరణతో ప్రతి వాడలో భగవంతుని పారాయణాలు చేస్తూ ప్రభాత బేరి నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుని రాధా గోపికల వేషాధారణాలు ఎంతో ఆకట్టుకున్నాయి. సాయంత్రం నిర్వహించిన శోభాయాత్రలో చిన్నారుల వేషధారణలతో పాటు పట్టణ పెద్దలు యువకులు పాల్గొని శోభ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాధ్యాయ పరివార్ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని అన్నారు. శోభయాత్రలో పట్టణ పెద్దలు, యువకుల కేరింతలతో భగవంతుని నామస్మరణం కొత్తూర్ పట్టణం మర్మోగింది. అనంతరం స్వాధ్యాయ పరివార్ ప్రత్యేక పూజలు నిర్వ హించి, శ్రీకృష్ణుని తొట్టెల్లో వేసి ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కార్యక్రమంలో చిన్నారుల కేరింతలతో ప్రజలను ఎంతో సంతోష పడ్డారు. యేగేశ్వర క్షేత్రంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాల న్నారు. అలాంటి మహోన్నత కార్యక్రమాలు కేవలం ఆధ్యాత్మికతతోనే భగవంతునికి సంబంధించిన ఆధ్యాత్మికత పరంపూజ్య దాదాజీ, దీది ఆశీస్సులతో ఆధ్యాత్మికత భోదన పొందవచ్చున్నారు. స్వాధ్యాయం అంటే తనకు తను తెలుసుకోవడం, తాను ఎలాంటి కార్యం చేయాలి, తన నడవడిక ఎలా ఉండాలనేది స్వాధ్యాయ కేంద్రాల్లో మాత్రమే తెలుస్తుందన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు



### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**మంచాల- నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 16)**
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల శివకుమార్, నూకం మల్లేష్ బైకని ఐలయ్య నూకం జంగయ్య, నూకం రాయుడు, చీమర్ల గణేష్, నూకం యాదయ్య, ఆవశ్రీశైలం,నూకం రాజు, ఆవ విగ్నేష్, తలారి నాగరాజు, నూకం రమేష్, తలారి శంకరయ్య, నూకం భాస్కర్, చీమర్ల లింగం, చీమర్ల శ్రామిక్, బోయిని పవన్, వెంకట్ రెడ్డి, బోయిని ప్రశాంత్, నూకం సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 16)**
షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు పరిధిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటింటి పర్యటనలో భాగంగా సాయిబాబా కాలనీ ఫేజ్%-%2 అరుణోదయ, బాబా కాలనీలో అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అవసరమైన చోట్ల డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మహిళల సమస్యలను స్వయంగా విని స్పందించిన ఎమ్మెల్యే, కాలనీలో దొంగల బెడద ఎక్కువగా ఉందని తెలియజేయడంతో ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహించేలా పోలీసు శాఖను ఆదేశించారు. అంతేకాకుండా, ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో కాలనీ అభివృద్ధి అధ్యక్షుడు మంగ శంకర్ (ఏఎస్ఎస్ఐ), గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, న్యాయవాది చంద్రయ్య, అమర్నాథ్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, రామకృష్ణ, పురుషోత్తం రెడ్డి, రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, కాంగ్రెస్ యువ



నాయకుడు కిరణ్, వెంకట్ రెడ్డి, రామిరెడ్డి, టీఆర్ఎస్ యువ నాయకుడు శివ, చేగు విశ్వనాథం, పవన్ అజయ్, బబుల్, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, గుంటి రమేష్, టీచర్ నర్సింలు, మాజీ సర్పంచ్ కృష్ణ, కృష్ణారెడ్డి, క్రాంతికుమార్, శివరాజ్, సుభాష్, సోలిపూర్ అంజి, కాలనీ మహిళలు, యువకులు మరియు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను నేరుగా విన్న ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## బయోమెట్రిక్ అటెండెన్స్ నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి

**(నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 16):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం తెలంగాణ మెడికల్ హెల్త్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఓం నారాయణ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ అబ్బాస్‌కు రిప్రజెంటేషన్ సమర్పిం చారు. ఈ సందర్భంగా ఓం నారాయణ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇప్పటికే తక్కువ జీతాలు పొందుతున్నారని, గత నాలుగు నెలలుగా ఆ జీతాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ బాధ్యతలు మరింత ఇబ్బందులు కలిగిస్తున్నందున ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బయోమెట్రిక్ హాజరు విధానం నుండి తక్షణమే మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్తేర్,




కిరణ్, దుర్గాప్రసాద్, వరలక్ష్మి, మల్లేశ్వరి తదితర ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు యాచారానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

### ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు బోడ ముత్యాలు

**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 16):**
ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 18న యాచారం మండల కేంద్రంలో డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ఉంటుందని ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు బోడ ముత్యాలు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగులు, వితంతువులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 16):**
యాచారం మండలంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ప్రతి గ్రామములో ఘనంగా నిర్వహించారు. శనివారం అనంతరం శ్రీకృష్ణ అష్టమి రోజున ఉట్టి కొట్టే వారు ఉపవాస దీక్ష దీక్ష ఉంటారు. ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. శ్రీకృష్ణుని విగ్రహాలను, బుట్టిలో ఉంచి ఊపుతూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. హిందువులలో ముఖ్యమైన పండుగ కొలు స్తారు. కానీ శ్రీకృష్ణుడు ఎనిమిదవ అవతారంగా కృష్ణుని అలంకరిస్తారు. చిన్నారులను శ్రీకృష్ణుని వేషధారణలతో అలంకరిస్తారు, ఉట్టి కొట్టడం మన సాంప్రదాయంలో కుండలో పెరుగు వెన్న ఉంచి ఎత్తుగా వేలాడదీసి ఒకరిపై ఒకరు ఎక్కి దాన్ని ఉట్టిని కొట్టడానికి ప్రయత్నం చేస్తారు. ఈ ఉట్టి వేడుకలను గ్రామ ప్రజలు, పెద్దలందరూ ఆసక్తిగా ఎదురుచూస్తారు. ఉట్టి కొట్టేవారు త్యాగానికి ప్రతీకగా నిలుస్తారు. ఈ పండుగను ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకుంటారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామ ప్రజలందరూ ఆసక్తిగా సంతోషం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకట్ రెడ్డి, పెండ్యాల చంద్రయ్య, లిక్కి సుధాకర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి, సిహెచ్ సత్యం, కాకులారం శ్రీను, కాయితి యాదగిరి రెడ్డి, సిద్ధ గొని జైపాల్, ఇటుకల వెంకట్ రెడ్డి, వేణు, బ్రహ్మాచారి, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత భాగ్యనగర్ కాలనీలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య.మందమర్రి, ఆగస్టు 16:**
రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా మందమర్రి పట్టణంలోని పలు కాలనీలు మునిగిపోయాయి. ముఖ్యంగా రెండో జోన్‌లోని 15వ వార్డు భాగ్యనగర్ కాలనీ ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిమల్ల నర్సింగ్ గారు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయిలింగు గారికి సమాచారం అందించగా, కమిషనర్ గారు వెంటనే స్పందించి కాలనీలో పర్యటించారు. వర్షంలోనే స్థానికుల ఇళ్లలోకి ప్రవేశించిన వరదనీటిని పరిశీలించిన ఆయన, సమస్యకు గల కారణాలను తెలుసుకున్నారు. కాల్వలను వెడల్పు చేసి శుభ్రం చేయిస్తామని, అలాగే భాగ్యనగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టును ఎత్తుపెంచి పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ "వరద నీరు ఇళ్లలోకి రావడానికి ప్రధాన కారణం సింగరేణి కాలనీలలోని ప్రధాన కాలువల్లో మట్టి, చెట్లు పేరుకుపోయినా అధికారులు పట్టించుకోకపోవడం. రహదారులపై చిన్న పైపులతో కల్వర్టులు వేసి, వాటిని మరమ్మతు చేయకపోవడం. ప్రధాన కల్వర్టుల ఎత్తు పెంచకపోవడం, భాగ్యనగర్ రహదారి వద్ద కొత్త కల్వర్టు నిర్మించకపోవడం వల్లే ఈ సమస్యలు వస్తున్నాయి. సింగరేణి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ విషయంపై వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి పర్యటించి సమస్యల పరిష్కారం కోసం హామీ ఇవ్వడం అభినందనీయం" అన్నారు. అలాగే ఆయన, ఇప్పటికైనా మందమర్రి సింగరేణి జిఎం గారు స్పందించి వరద సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



